# 5

# గృహములో క్రైస్తవ స్త్రీ

*"గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యముకంటె అమూల్యమైనది.*

*. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .*

*ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు - 'చాల మంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించి యున్నారు గాని వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును' " (సామెతలు 31:10, 28, 29).*

గృహములో దైవ భక్తిగల స్త్రీ సామెతల గ్రంథమందు బహు రమ్యముగా వర్ణించబడింది. తన భర్త తనయందు నమ్మికయుంచుతాడు. ఆమె అతనిని సగౌరవంగా చూచుకొంటుంది. కుటుంబ అవసరతలు తాను తీర్చుటకై అతనికి ఆమె సహాయ పడుతుంది. తన భర్తయు తన పిల్లలూ తగిన వసతి కలిగియుండేలా చూచుటలో తన హృదయాన్ని నిలుపుతుంది. వ్యవహారాలలో చురుకుగా ఉంటుంది. ఆమె పేదలయెడల దయ కలిగియుంటుంది. వారికి సహాయము చేయ ఆమె పూనుకుంటుంది. ఆమె జ్ఞానంగా మాట్లాడుతుంది. తన కుటుంబ సభ్యులయెడల తాను చూపే ప్రేమనుబట్టి, వారందరు ఆమెను మెచ్చుకుంటారు. ఆమెను పొగుడుతారు. ఆమె చేతిపనులు ఆమెకు తెలివిగా ప్రశంసలనిస్తాయి (సామెతలు 31:10-31). "అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును" (సామెతలు 31:30).

గుణవతియైన స్త్రీ సమాజానికి బహు విలువైనది, కుటుంబము యొక్క మంచికి ప్రభావితురాలై ఉంటుంది. "భార్య దొరికినవానికి మేలు దొరికెను అట్టివాడు యెహోవావలన అనుగ్రహము పొందినవాడు" (సామెతలు 18:22). "నెనరుగల స్త్రీ ఘనతనొందును" (సామెతలు 11:16ఎ). "గృహమును విత్తమును పితరులిచ్చిన స్వాస్థ్యము సుబుద్ధిగల భార్య యెహోవాయొక్క దానము" (సామెతలు 19:14).

అనేకమంది పురుషులకును, అనేక కుటుంబాలకును స్త్రీలు బలమిచ్చువారు లేక కూల్చివేయువారునైయుంటారు. "యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము సిగ్గు తెచ్చునది వాని యెముకలకు కుళ్లు" (సామెతలు 12:4). "జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకును" (సామెతలు 14:1).

## తల్లిగా

గృహములో భార్య యొక్క ప్రభావం తక్కువగా అంచనావేయరాదు. ఆమె జీవితం కుటుంబం మీద ఎక్కువ ప్రభావము చూపుతుంది, సామాన్యంగా, ఆమె తన పిల్లలతో ఎక్కువ సమయం గడుపు తల్లియైయుంటుంది. పిల్లలు తరచుగా వెంటాడే మార్గం తల్లి

జీవితాన్ని ప్రతిబింబింపజేస్తుంది.

తమ పిల్లలకు తర్ఫీదు నివ్వడంలో తండ్రులు ప్రత్యేకమైన హెచ్చరికను పొందారు. పౌలు యిలా రాశాడు, “తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి” (ఎఫెసీయులకు 6:4). స్త్రీ సహజంగా తన పిల్లలకు ఉపదేశం చేస్తుందని, పురుషులు ఈ బాధ్యత విషయంలో కొన్నిసార్లు అశ్రద్ధ చేస్తారని సూచిస్తుంది. ఏదియెలాగున్నా, చివరి బాధ్యత తండ్రి భుజాలమీదనే పెట్టబడింది. తన పిల్లలను దిద్దనందుకు ఏలీ ఖండింపబడిన ఉదాహరణ కన్పిస్తుంది (1 సమూయేలు 2:29, 30; 3:13, 14). తన పిల్లలను తన యింటివారిని దేవుని మార్గంలో నడిపించ గలడనేదానికి సంబంధించి దేవుడు అబ్రాహామును ఆశీర్వదించ వాగ్దానం చేశాడు (ఆదికాండము 18:19).

ఏదియెలాగున్నా, గృహంలో తమ పిల్లలకు తర్ఫీదునిచ్చే ముఖ్యమైన బాధ్యత తల్లులకే ఉంది. యెరూషలేములో నిలిచియుండినందుకు యేసును యోసేపు కాదు, మరియయే గద్దించింది: “ ‘కుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదకుచుంటిమి’ ” (లూకా 2:48బి). తిమోతి విశ్వాసం మీద ప్రభావాన్ని కనుపరచినవారెవరో పౌలు యిలా అంటున్నాడు: “నీయందున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, ... ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీ తల్లియైన యునీకేలోను వసించెను, అది నీయందు సహ వసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను” (2 తిమోతి 1:5). గొప్ప స్త్రీలు ఉత్తమ శ్రేణి పిల్లలను పెంచారు.

పిల్లలు తమ తలిదండ్రులకు లోబడ బద్ధులైయున్నారు. ఇశ్రాయేలుతో దేవుడు చేసిన నిబంధనలో, తమ తండ్రులను తల్లులను సన్మానించవలసిందిగా దేవుడు పిల్లలకు ఆజ్ఞాపించాడు (నిర్గమకాండము 20:12; ద్వితీయోపదేశకాండము 5:16). కుమారునికి సొలొమోను యిలాటి సలహానిచ్చాడు:

> నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము (సామెతలు 1:8; 6:20).
>
> నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము నీ తల్లి ముదిమియందు ఆమెను నిర్లక్ష్యము చేయకుము (సామెతలు 23:22).
>
> నీతిమంతుని తండ్రికి అధిక సంతోషము కలుగును జ్ఞానముగలవానిని కనినవాడు వానివలన ఆనందమునొందును. నీ తలిదండ్రులను నీవు సంతోషపెట్టవలెను నిన్ను కనిన తల్లిని ఆనందపరచవలెను (సామెతలు 23:24, 25).

క్రొత్త నిబంధన ఈ చర్చనీయాంశాన్ని చేపట్టింది. పౌలు పాత నిబంధననుండి ఉల్లేఖించి తమ తండ్రిని తల్లిని సన్మానింపవలసిందిగా పిల్లలకు తెలిపాడు (ఎఫెసీయులకు 6:2). “పిల్లలారా, ప్రభువునందు మీ తలిదండ్రులకు విధేయులైయుండుడి; ఇది ధర్మమే” అని అన్నాడు (ఎఫెసీయులకు 6:1). “పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల

మాట వినుడి; ఇది ప్రభువును బట్టి మెచ్చుకొనదగినది” అని కూడ అతడు తెలిపాడు (కొలొస్సయులకు 3:20). “తలిదండ్రులు” అనడంలో, పిల్లలు తమ తల్లికి లోబడాలి, తండ్రికి లోబడాలి. పిల్లలకు తర్ఫీదునిచ్చే కార్యక్రమంలో అటు తండ్రి, యిటు తల్లి యిద్దరు బాధ్యతను పంచుకోవాలి. తమ తల్లులకు అవిధేయులైన పిల్లలు దేవునికి, దేవుని ఆజ్ఞకు అవిధేయులైయుంటారు.

అన్యజనుల యొక్క దుష్ట సమాజాన్ని పౌలు వర్ణించాడు - అందులో తమ తలిదండ్రులను గౌరవించనివారు, అవిధేయులు ఉన్నట్టు చెప్పాడు. అంటే తల్లులకు అవిధేయులైనవారు అందులో చేర్చబడ్డారు. తమ తలిదండ్రులయెడల అలా నడుచుకొన్న వారిని, హత్య చేసేవారితో, ద్వేషించేవారితో సమానంగా ఎంచారు (రోమా 1:28–31), మరియు వారు స్వార్థ ప్రియులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జన ద్వేషులు, ద్రోహులు, గర్వాంధులతో చేర్చబడ్డారు (2 తిమోతి 3:2–4). కొందరైతే పితృ హంతుకులును, మాతృ హంతకులు కూడా ఉన్నారు (1 తిమోతి 1:9).

మోషే ధర్మశాస్త్రము క్రింద, తండ్రుల పట్లగాని అలక్ష్యము లేక తిరస్కారము కనుపరచే పిల్లలు కఠినంగా శిక్షింపబడేవారు. లేవీయకాండము 20:9 యిలా అంటుంది, “ఎవడు తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను. వాడు తన తండ్రినో తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు.” (ద్వితీయోపదేశకాండము 22:18–21 కూడ చూడు.)

తల్లులును, స్త్రీలును సాధారణంగా గౌరవంతో చూడబడాలి. వృద్ధ స్త్రీలను తల్లులుగాను, యౌవన స్త్రీలను అక్క చెల్లెండ్రని పూర్ణ పవిత్రతో చూడాలని పౌలు తిమోతికి హెచ్చరిక చేశాడు (1 తిమోతి 5:2). తల్లులు పొందవలసిన సన్మానం, సకల స్త్రీల యెడల మర్యాదను, స్త్రీల పట్ల పౌలుకుండే భావం చూపుతుంది. యేసుకొరకు జీవించే స్త్రీలు బహు హెచ్చయిన గౌరవానికి పాత్రులుగా ఎంచాలని క్రొత్త నిబంధన తెలుపుతుంది.

## భార్యగా

వృద్ధ స్త్రీలు యౌవన స్త్రీలకు యిచ్చే ఉపదేశంలో గృహములో భార్యయొక్క ప్రాధాన్యత బయలుపరచబడుతుంది:

> ఆలాగుననే వృద్ధ స్త్రీలు ... ప్రవర్తనయందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవునివాక్యము దూషింపబడకుండునట్లు, యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును యింట ఉండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశముచేయువారునై యుండవలెననియు బోధించుము (తీతు 2:3–5).

యౌవన స్త్రీలు యింట మంచి తల్లులుగాను, భార్యలుగాను ఉండవలెనని ఈ ఉపదేశము సూచిస్తుంది. వారు భర్తలను ప్రేమించువారుగా ఉండాలి (గ్రీకు: *philandrous*) పిల్లలను ప్రేమించువారుగా ఉండాలి (గ్రీకు: *philoteknous*) భర్తలకును, పిల్లలకును వారు చూపవలసిన “ప్రేమ” *phile* “ప్రేమ,” *agape* “ప్రేమ” కాదు. ఉద్వేగంతో కూడిన

స్నేహపూరితమైన బంధం స్త్రీ తన భర్తయెడలను, పిల్లలయెడలను వ్యక్తపరచాలని ఈ పదం ఉపయోగింపబడియుండవచ్చు. ఆలాటి ప్రేమ విదితంగా (వాస్తవంగా) ఉపదేశింప బడవచ్చు, చేపట్టవచ్చును కూడ.

భార్యలు యింట ఉండి పనిచేయువారుగా ఉపదేశింపబడాలి. అక్షరార్థంగా *oikourous*, అంటే, "యింటి పనులు చేయువారు" అని అర్థం – ఈ పదం క్రొత్త నిబంధనలో తీతు 2:5లో మాత్రమే కన్పిస్తుంది. భార్యలకు సంబంధించిన ఈ ప్రతిపాదన – కుటుంబ బాధ్యతను వహించే పురుషుల పనికి భిన్నమయ్యింది – వారు యింటిని చక్కబెట్టు పని (స్త్రీలు) కలిగియున్నారు. ఏ స్థాయివరకు యిది నిర్బంధకమై ఉందని ఈ వచనం చెప్పలేదు. ఏదియెలాగున్నా, గుణవతియగు భార్యకు సంబంధించిన వర్ణనలో ఆమె పని కేవలం యింటివరకే పరిమితియైనట్టు సూచించదు (సామెతలు 31:14, 16, 24). అపొస్తలుల కార్యములు 18:18లో ప్రిస్కిల్ల ప్రయాణాలేమి, కార్యకలాపాలేమి కేవలం గృహానికే స్త్రీలు పరిమితి చేయబడినట్టు కన్పించదు.

## ముగింపు

గృహంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యతను అధికంగా నొక్కి పలకటం లేదు. పురుషుడు యివ్వలేని స్పర్శను స్త్రీ తన గృహానికి యిస్తుంది. తన సున్నితమైన శ్రద్ధ, తాను గ్రహించే విధానాలు, ప్రేమతో చూపే అక్కర, తన సాధువైన స్వభావం ఎవరే యివ్వలేనిదాన్ని యిస్తుంది. బలానికి, ప్రోత్సాహానికి, సలహాకు, సహాయానికి పురుషునిచే అనేకమార్లు అలక్ష్యం చేయబడిన చిన్న చిన్న వివరాల కొరకు పిల్లలు ఆమె తట్టు తేరి చూస్తారు. పిల్లలు తమ దేవుని, తమ తండ్రిని, అధికారంలో ఉన్నవారిని గౌరవించడానికి అన్నిటికంటె ఎక్కువగా ఆమె తన పిల్లలకు తర్ఫీదునిస్తుంది. ఆమె చెప్పే మాటలతోనే కాదు, గాని ఆమె కదలిక, మానసిక స్థితి, చర్యలన్నిటిచేతను వారు నేర్చుపొందుతారు. దేవునికి శ్రద్ధగా సేవచేయడం ద్వారా, గృహిణి ఆమె భర్త, పిల్లలు, దేవునినుండి కూడ ఘనత పొందుతారు.

# విధవరాండ్రపట్ల శ్రద్ధ

పురుషులకంటెను కొన్ని సందర్భాలలో స్త్రీల యొక్క అవసరతల పట్ల క్రైస్తవులు ఎక్కువ అక్కర కలిగియుండాలని క్రొత్త నిబంధన ఉపదేశాలు చూపుతున్నాయి. విధవల పట్ల శ్రద్ధను గూర్చి ప్రస్తావింపబడలేదు గాని, విధవరాండ్ర అవసరతలను తీర్చడం ఆది సంఘం యొక్క అక్కరయైయుంది. అపొస్తలుల కార్యములు 6:1–3లో మనం యిలా చదువుతాం,

> ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయులమీద గ్రీకు భాష మాట్లాడు యూదులు సణుగసాగిరి. అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమయొద్దకు శిష్యుల సమూహమును పిలిచి "... సహోదరులారా, **ఆత్మ**తోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము" (1 తిమోతి 5:3, 16; యాకోబు 1:27 చూడు.)

సంఘముచే సహాయము పొందదగిన స్త్రీలు గొప్ప భక్తి సమర్పణలు గల స్త్రీలుగా వర్ణింపబడ్డారు. "దేవునిమీదనే తన నిరీక్షణనుంచుకొని, విజ్ఞాపనలయందును ప్రార్థనలయందును రేయింబగలు నిలుకడగా ఉండును" (1 తిమోతి 5:5). చెప్పబడిన యోగ్యతలన్నియు తాను కనుపరచినట్టయితే, వృద్ధులైన విధవరాండ్రకు సహాయం చేయాలి:

> అరువది ఏండ్లకంటె తక్కువవయస్సు లేక, ఒక్క పురుషునికే భార్యయై, సత్ క్రియలకు పేరుపొందిన విధవరాలు పిల్లలను పెంచి, పరదేశులకు ఆతిథ్యమిచ్చి, పరిశుద్ధుల పాదములు కడిగి, శ్రమపడువారికి సహాయముచేసి, ప్రతి సత్కార్యము చేయ బూనుకొనినదైతే ఆమెను విధవరాండ్ర లెక్కలో చేర్చవచ్చును (1 తిమోతి 5:9, 10).

ఈలాటి స్వభావము గల స్త్రీలు బహు ఆదర్శప్రాయులై సమాజంలో బహుగా గౌరవింపబడు వారైయుంటారు. ఈలాటి స్త్రీలు యేసు బోధ యొక్క ఫలమైయుంటారు. ఇది సమాజంలో స్త్రీల స్థానాన్ని పెంపొందించడమే కాదు, వారికి మరి ఏ ఇతర బోధలు తెచ్చి ఇవ్వలేని ఆత్మోన్నత్య లక్షణాలను కలిగిస్తుంది.